ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 27.05.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సిక్కిం పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నాథూలా పాస్‌ను సందర్శించి, అక్కడి సైనికులతో ముచ్చటిస్తారు.
2. ఎబోలా వైరస్ ను అరికట్టేందుకు - రష్యా శాస్త్రవేత్తలు - ఒక కొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు రష్యా ఆరోగ్య మంత్రి మిఖాయిల్ మురాష్కో ప్రకటించారు.
3. నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ కేసులో CBI మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసింది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు మొహాలీలో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతాయి.

------------------------------

**REV. PRESIDENT- SIKKIM**

సిక్కిం పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నాథూలా పాస్‌ను సందర్శించి, అక్కడి సైనికులతో ముచ్చటిస్తారు. సీనియర్ ఆర్మీ అధికారులు ఆ ప్రాంతంలో జరుగుతున్న వివిధ కార్యకలాపాలను రాష్ట్రపతికి వివరిస్తారు. బాబా హర్భజన్ సింగ్ ఆలయాన్ని ముర్ము సందర్శిస్తారు. అనంతరం, గాంగ్‌టక్‌లోని మనన్ కేంద్రంలో జరిగే సిక్కిం విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి విద్యార్థులకు డిగ్రీలు, పతకాలను ప్రదానం చేస్తారు.

**NSD**

**------------------------------**

**RUSSIA - EBOLA VACCINE**

ఎబోలా వైరస్ ను అరికట్టేందుకు - రష్యా శాస్త్రవేత్తలు - ఒక కొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు రష్యా ఆరోగ్య మంత్రి మిఖాయిల్ మురాష్కో ప్రకటించారు. కాంగోలో ఇటీవల

వ్యాపించిన వ్యాధులకు కారణమైన అరుదైన **'బుండిబుగ్యో'** మహమ్మారిపై కూడా ఈ వ్యాక్సిన్ పనిచేసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ నెల 17వ తేదీన కాంగో, ఉగాండాలలో ఎబోలా వ్యాప్తిని WHO ప్రపంచ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి గా ప్రకటించిన విషయం తెలిసిందే...

ఈ నేపథ్యంలో భారత పౌర విమానయాన సాధికార సంస్థ  విమానయాన సంస్థలకు కొన్ని నిర్దేశాలు జారీ చేసింది. ఉగాండా, కాంగో దేశాలకు విమాన సర్వీసులు నడిపే సంస్థలు... ప్రయాణికులు విమానం దిగడానికి ముందే వారి నుండి 'స్వీయ-ధృవీకరణ పత్రాలను' తప్పనిసరిగా సేకరించాలని డీజీసీఏ ఆదేశించింది.

**NSD**

**----------------------------**

**GOYAL-ROUNDTABLE**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కెనడా వాణిజ్య మంత్రి మణిందర్ సిద్ధూతో కలిసి భారత్-కెనడా పెట్టుబడుల రౌండ్‌టేబుల్' సమావేశానికి సహ అధ్యక్షత వహించారు. కెనడాకు చెందిన ప్రముఖ పెన్షన్ ఫండ్‌లు, సావరీన్, ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు, కెనడా-ఇండియా వాణిజ్య మండలి సభ్యులు, ఇతర భాగస్వాములతో విస్తృతంగా చర్చలు జరిపినట్లు గోయల్ తెలిపారు.మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక రంగ సంస్కరణలు, సులభతర వాణిజ్యం  పై భారత్ ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ప్రపంచ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలు లభిస్తున్నాయని మంత్రి సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. స్వచ్ఛమైన ఇంధనం, టెక్నాలజీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధ, తయారీ రంగం, రవాణా వంటి రంగాలలో భారత్ తో భాగస్వామ్యం కలిగి ఉండాలని పెట్టుబడిదారులను కోరారు.

**NSD**

**----------------------------**

**ECI**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబిత ప్రత్యేక సవరణ చట్టబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈరోజు తీర్పు వెలువరించనుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జైమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ ఏడాది ప్రారంభంలో సుదీర్ఘ విచారణల అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 దాని కింద రూపొందించిన నిబంధనల ప్రకారం ఈసీఐకి ఉన్న అధికారాలకు మించి ఉందని పిటిషనర్లు వాదిస్తున్నారు.

**NSD**

-----------------------------

**PRATAORAO - THEME OF YOGA 2026**

వృద్ధాప్యంలో ఆరోగ్యంగా, దృఢంగా ఉండటానికి ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ఎంతో అవసరమని కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావ్ జాదవ్ పేర్కొన్నారు. ఖజురహోలో ఈరోజు జరిగిన "యోగా మహోత్సవం - అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026కు 25 రోజుల కౌంట్‌డౌన్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన... భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వంలో అంతర్భాగమైన యోగా... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆమోదించిన తర్వాత, సంపూర్ణ ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ఒక ప్రపంచ ఉద్యమంగా రూపాంతరం చెందిందని మంత్రి గుర్తుచేశారు. వచ్చే నెల 21వ తేదీన జరుపుకోబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 సందర్భంగా "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనేది ఇతివృత్తంగా నిర్ణయించారు.

**NSD**

-----------------------------

**CBI - NEET CASE**

నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ కేసులో CBI మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసింది. ఈ కేసులో దర్యాప్తు సంస్థ ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పూణే, లాతూర్,

అహిల్యానగర్ నుండి మొత్తం 13 మంది నిందితులను అరెస్ట్ చేసింది. సీబీఐ ఇప్పటివరకు 49 చోట్ల సోదాలు నిర్వహించి, పలు అక్రమ పత్రాలు, లాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుంది. మెడికల్ కాలేజీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ యూజీ 2026 పరీక్ష, పేపర్ లీక్ ఆరోపణల నడుమ రద్దయిన సంగతి తెలిసిందే.

**NSD**

**----------------------------**

**PM-OM BIRLA-NEHRU**

భారత మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆయనకు నివాళులర్పించారు.

**NSD**

**----------------------------**

**VIRENDRA-PM AJAY APP**

షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాల అమలును డిజిటలైజ్ చేయడానికి, మరింత బలోపేతం చేయడానికి సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ నిన్న న్యూఢిల్లీలో **'PM-AJAY'** పోర్టల్, **'AJAY'** మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. పూర్తిగా డిజిటల్ వర్క్ ఫ్లో, రియల్-టైమ్ ప్రాసెసింగ్ వైపు మారాలనే లక్ష్యంతో రూపొందించిన 'ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన' PM-AJAY పథకం అమలును ఈ పోర్టల్ వేగవంతం చేస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. పథకానికి సంబంధించిన సేవలను మొబైల్ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం, గ్రామ స్థాయిలో ప్రణాళిక అమలు, క్షేత్ర-స్థాయి పర్యవేక్షణను మెరుగుపరచడం, రియల్-టైమ్ రిపోర్టింగ్‌ను సులభతరం చేయడం, పారదర్శకత, డిజిటల్ గవర్నెన్స్‌ను బలోపేతం చేయడం ఈ 'PM AJAY' మొబైల్ యాప్ ముఖ్య ఉద్దేశ్యమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఈ సందర్భంగా డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ సంక్షేమ కార్యక్రమాల కోసం పారదర్శకమైన, డిజిటల్, సాధికారతతో కూడిన సేవలను అందించడంలో ఈ పోర్టల్ ఒక పెద్ద ముందడుగు అని అభివర్ణించారు.

**NSD**

**----------------------------**

**IPL-CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా మొహాలీలోని న్యూ చండీగఢ్‌లో ఈరోజు రాత్రి ఏడున్నర గంటలకు జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తలపడుతాయి. ఇందులో గెలిచిన జట్టు శుక్రవారం జరిగే క్వాలిఫైయర్-2లో గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది. ఆ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు, ఈ నెల 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ జట్టుతో తలపడుతుంది.

కాగా నిన్న రాత్రి ధర్మశాలలో జరిగిన క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పై - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 92 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది.

**NSD**

**----------------------------**

**PM-HEATWAVE**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. ప్రజలంతా ఎల్లప్పుడూ శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని, ఇళ్ల నుండి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా నీటిని వెంట తీసుకెళ్లాలని మోదీ ఒక సోషల్ మీడియా పోస్ట్ లో సూచించారు.

**NSD**

**----------------------------**

**IMD-WEATHER**

హర్యానా, చండీగఢ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో ఈ రోజు తీవ్రమైన వడగాల్పుల వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దా , జార్ఖండ్, ఒడిశా, **తెలంగాణ,** ఉత్తరాఖండ్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది.పశ్చిమ బెంగాల్, కొంకణ్, గోవా, ఒడిశా, సౌరాష్ట్ర, కచ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో వేడి, ఉక్కపోత వాతావరణం ఉంటుందని తెలిపింది. అలాగే హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, పంజాబ్, **తెలంగాణ**, ఉత్తరప్రదేశ్, విదర్భలలో ఈ రాత్రి పూట కూడా వాతావరణం వేడిగా ఉంటుందని పేర్కొంది.

కాగా ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, బీహార్, కర్ణాటక, త్రిపుర, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**TRIPTI MP-I**

**27-05-2026**

**GOYAL-ROUNDTABLE**

Union Commerce and Industry Minister Piyush Goyal co-chaired the 'Canada-India Investment Roundtable' alongside his Canadian counterpart Maninder Sidhu. Mr Goyal said, he held extensive discussions with Canada's leading pension funds, sovereign and institutional investors, members of the Canada-India Business Council and other stakeholders. The Minister highlighted in a social media post, the Indian Government's focus on infrastructure, financial sector reforms and ease of doing business is creating unprecedented opportunities for global investors. He invited stakeholders to partner with India in areas such as clean energy, technology, digital infrastructure, AI, manufacturing and supply chain diversification. Mr Goyal also discussed ways to strengthen collaboration in financial markets to support sustainable growth and shared prosperity for both countries.

**<<>> PRIYA/ 0825**

**TRIPTI** **MP-I**
**27-05-2026**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a yellow alert for heat wave conditions today over parts of Delhi, with maximum temperature hovering between 43 and 45 degrees Celsius. Severe heat wave conditions are also expected to persist during the day in places over Haryana, Chandigarh, Madhya Pradesh, Punjab, Rajasthan, Uttar Pradesh and Vidarbha. In Chhattisgarh, Coastal Andhra Pradesh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha, Telangana and Uttarakhand also similar conditions are expected. Gangetic West Bengal, Konkan and Goa, Odisha, Saurashtra, Kutch, Tamil Nadu, Puducherry and Karaikal are expected to experience hot and humid weather conditions. Warm night conditions are likely to prevail tonight in Haryana, Chandigarh, Delhi, Madhya Pradesh, Punjab, Telangana, Uttar Pradesh and Vidarbha.

The Weather Agency also predicted heavy rainfall in parts of north-east India, Bihar, Interior Karnataka, Tripura, Sub-Himalayan West Bengal and Sikkim today.

**PRIYA/0703**

The Supreme Court will today pronounce its judgment on a batch of petitions challenging the legality of the Special Intensive Revision (SIR) of the electoral rolls done by the Election Commission of India. A Bench of Chief Justice of India (CJI) Surya Kant and Justice Joymalya Bagchi is scheduled to pronounce its verdict today after reserving judgment in the matter earlier this year, following extensive hearings. The petitions challenge the legality of the SIR exercise undertaken by the poll body, contending that the revision process exceeds the powers conferred upon the ECI under Article 326 of the Constitution, the Representation of the People Act, 1950, and the rules framed thereunder.

**TRIPTI :: AARTI** **MP-I** **27-**

**05-2026**
**REV. PRESIDENT- SIKKIM**

President Droupadi Murmu will visit Nathula Pass in Sikkim this morning on the second day of her visit to the state. The President will interact with soldiers stationed at Nathula, where senior Army officers will brief her on various activities in the area. She will also visit the Baba Harbhajan shrine.

**Later in the day, President Murmu will award degrees and medals to students during convocation ceremony of Sikkim University at Manan Kendra in Gangtok. Nearly 14 thousand degrees across 33 departments will be awarded along with 285 Gold and Silver medals to meritorious students which include 199 women.**

Yesterday, the President visited the Orchidarium and the Namgyal Institute of Tibetology. Governor Om Prakash Mathur, Chief Minister Prem Singh Tamang and other dignitaries welcomed the President at the Orchidarium.

**<><>CB/ 0737**

**TRIPTI** **MP-I**
**27-05-2026**
**PM-NEHRU**

Prime Minister Narendra Modi has paid homage to former Prime Minister Pandit Jawaharlal Nehru on his death anniversary.

**PRIYA/0813**

**TRIPTI** **DP-I**
**27-05-2026**
**OM BIRLA-NEHRU**

Lok Sabha Speaker Om Birla has paid tributes to former Prime Minister Pandit Jawaharlal Nehru on his death anniversary.

**PRIYA/0846**

**TAPAN** **DP-I**
**27-05-2026**
**PM-HEATWAVE**

Amid rising temperatures in different parts of the country, Prime Minister Narendra Modi has urged citizens to take as many precautions as possible. In a social media post, Mr Modi advised all to keep themselves hydrated and carry water when stepping out of homes. Stressing about increasing difficulties caused by the heat in daily life, Mr Modi said that in such weather, sensitivity becomes a great source of support. He suggested offering a glass of water to anyone who is thirsty. He also asked everyone to keep in touch with family and loved ones to inquire about their well-being, reminding them to drink plenty of water, avoid going out in the harsh afternoon sun, and rest as much as they can. He further directed placing a small vessel filled with water outside homes, balconies, rooftops, shops, or offices, keeping in mind the animals and birds. Mr Modi also appreciated the efforts those who keep water in pitchers outside their homes and shops so that anyone can drink from them. The Prime Minister urged everyone to look after one another with complete sensitivity and compassion in these difficult days.

**PRIYA/1124 HRS**

**TRIPTI** **MP-II** **27.05.2026**
**RUSSIA - EBOLA VACCINE**

Russian Embassy in South Africa has said, scientists in Russia have developed a new vaccine against the latest strain of Ebola virus. Russian Health Minister Mikhail Murashko announced the development. Scientists said the vaccine may also work against the rare Bundibugyo strain linked to recent outbreaks in Democratic Republic of the Congo.

The World Health Organization (WHO) declared the Ebola outbreaks in the Democratic Republic of the Congo and Uganda a global public health emergency on 17th of this month under International Health Regulations.

Recently, Directorate General of Civil Aviation (DGCA) also issued a Standard Operating Procedure for airlines following the World Health Organization’s declaration as a Public Health Emergency of International Concern. The DGCA said airlines operating connectivity with Uganda and

Congo are required to ensure mandatory filing and collection of self-declaration forms before passengers disembark.

The Africa Centres for Disease Control and Prevention also declared the outbreak a continental health emergency. WHO has advised countries to strengthen screening of travellers arriving from affected areas and avoid travel to places where the Bundibugyo virus has been detected. Neighbouring countries, including South Sudan, are considered at high risk of infection spread.

Ebola is a serious viral disease with a high death rate. Currently, there are no officially approved vaccines or treatments specifically for the Bundibugyo strain.

**MAYUR/ANI/0831**

**TAPAN DP-I 27-05-2026**

**CBI - NEET CASE**

The Central Bureau of Investigation (CBI) has arrested two more accused in NEET-UG 2026 Examination paper leak case. The agency has arrested 13 accused so far in this case from Delhi, Jaipur, Gurugram, Nasik, Pune, Latur and Ahliyanagar. An accused namely Dr Manoj Shirure, a Latur-based doctor has been arrested in the NEET UG 2026 questions leak case. According to CBI, he played key role in facilitating three students including the son of an accused coaching centre owner in getting the Chemistry questions from the accused P V Kulkarni. Another arrested accused is Tejas Harshadkumar Shah, who is a physics faculty at Dr Abhang Prabhu Medical Academy, a Pune-based coaching centre. He got the leaked Physics questions of NEET UG 2026 Exam from arrested accused Manisha Havaldar.

CBI has so far conducted searches at 49 locations at various places and seized several incriminating documents, Laptops, and mobile phones. The NEET (UG) 2026 exam for admission to undergraduate courses in medical colleges, held on 3rd of this month, was cancelled amid allegations of paper leak.

**<><>DIPENDRA/1027**

**TAPAN DP-I 27-05-2026**

**PRATAORAO - THEME OF YOGA 2026**

The theme of International Day of Yoga 2026 to be observed on 21st of next month will be ***Yoga for Healthy Aging***. Union Minister of State for Ayush (Independent Charge), Mr. Prataprao Jadhav said this while attending the "Yoga Mahotsav - 25-Day Countdown to International Day of Yoga (IDY) 2026" in Khajuraho today. The Minister said that to remain healthy and fit at an old age it is imperative to practice Yoga on a regular basis.  The Minister also noted that Yoga, an integral part of India's cultural and spiritual heritage, has evolved into a global movement for holistic health and wellness following the United Nations' adoption of the International Day of Yoga in 2014, after the initiative of Prime Minister Shri Narendra Modi. The main event of International Day of Yoga 2026 celebrations will be held at Kolkata. A Yoga park, yoga sangam portal and specially designed T-shirts for the forthcoming International Day of Yoga 2026 were also unveiled by the Minister.

**<><>BISHAL/1134 HRS**